



# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఆగస్టు 09, 2026 | సంపుటి : 2 | సంచిక : 298 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

### 15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం

- ఆగస్టు 15 నుంచి పంపిణీ
- సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభం
- బోగస్ కార్డులకు చెక్
- డెబిట్ కార్డు తరహాలో కొత్త కార్డు
- వాలెట్‌లో పెట్టుకునేలా డిజైన్
- జిల్లాల వారీగా పంపిణీ
- పాత కార్డుల స్థానంలో కొత్తవి

**నిజామాబాద్,ఆగస్ట్8 :**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి జిల్లా పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. స్మార్ట్ కార్డు విషయంలో దాదాపు 8 నెలల నుంచి ప్రభుత్వం చేసిన ఆలోచన ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. ఆగస్ట్ 15న సంగారెడ్డిలో సిఎం వీటిని ప్రారంభిస్తారు. ఈ స్మార్ట్ కార్డులతో బోగస్ కార్డుల ఎత్తివేత సులువవుతందని భావిస్తున్నారు. జిల్లాల వారిగా స్మార్ట్ కార్డు పంపిణీ అంశంపై శ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. అదేరోజున మిగతా జిల్లాల్లో కూడా ప్రజా ప్రతినిధులు కార్డుల పంపిణీని లాంఛనంగా చేపడతారు. అయితే పంపిణీ వేదికలు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఈనెల 11 వరకు స్పష్టత రానుంది. స్మార్ట్ రేషన్ కార్డు ఆకర్షణీయంగా ఉండనుంది.

2లో..

## నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు



2లో..

**హైదరాబాద్,ఆగస్ట్8 :**
హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి, 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీదుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుందని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు.

## సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం
- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మిగతాది 2లో

**హైదరాబాద్,ఆగస్టు8 :**
సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు.

## పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం



2 లో

**హైదరాబాద్:**
దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలవాలని నిర్ణయించింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేయనుంది. ఈ మేరకు పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.



## హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

» వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
» సరూర్ నగర్ స్టేడియంలో తోపులాట

**హైదరాబాద్,ఆగస్ట్8 :**
నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది.

2లో..

## నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా

» కాంగ్రెస్ అణచివేతకు ఇదే నిదర్శనం
» సరూర్‌నగర్ ఘటనపై మండిపడ్డ రాంచంద్రరావు



**హైదరాబాద్,ఆగస్ట్8 :**
సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం తీవ్ర బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో 'మొహబ్బత్ కీ దుకాణ్' అని గొప్పలు చెప్తూ, తెలంగాణలో మాత్రం ఉపాధి కోరిన యువతపై లాఠీలు ఝుళిపిస్తున్నారని విమర్శించారు. హైడ్రాలో కేవలం 150 ఖాళీల కోసం వేలాది మంది యువత తరలిరావడం రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ తీవ్రతకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సాక్ష్యమని రామచందర్ రావు అన్నారు.

మిగతాద్ది 2 లో

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

» సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు
» రైతులు ఆరుతడి పంటలనే వేయాలి
» సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి




**నల్గొండఆగస్టు8 :**
ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు.

మిగతాద్ది 2 లో

## నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

- సరూర్ నరగ్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే
- రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ మోసానికి నిదర్శనం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2లో..

**హైదరాబాద్,ఆగస్ట్8 :**
హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను ప్రభుత్వం అవమానించిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకింత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయ్యిందంటూ ఫైర్ అయ్యారు.

## క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

- తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు
- నీటి వాటాల విఒషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది
- నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి
- మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్టు8**
క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం.




2 లో

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని పేర్కొన్నారు. హరీష్ రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయదారుడికి 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మీడియాతో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు. ప్రధాన ప్రతిపక్షం ముళ్లు క్టటెతో పొడిస్తేనే ఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని పేర్కొన్నారు.

## నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

మొదటిపేజీ తరువాయి

అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా అని అన్నారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో
'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అని అన్నారు.
రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని అన్నారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడం తో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు. హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీ సందర్భంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద జరిగిన ఘటనలపై హరీశ్ రావు 'ఎక్స్'వేదికగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని.. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.

## హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి

దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పక్రియ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్ట్‌ల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

## నిరుద్యోగ యువతపై ఇంత కాఠిన్యమా

మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచినా ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. హామీలను నమ్మి ఓటేసిన యువతను రోడ్లపాలేసి, కనీసం ఆశతో వచ్చిన వారిపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం అన్యాయమని రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ యువత ఆకాంక్షలపై అధికారంలోకి వచ్చారో, అదే యువత భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులపై పోలీసుల ప్రయోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, యువతకు సమాధానం చెప్పాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

మొదటిపేజీ తరువాయి

కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భంగా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్ ్గ÷÷-లఓల్గ÷వర్ మీదుగా వెళ్లాలని సూచించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆగస్టు 9, 10వ తేదీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. సీతాఫల్‌మండి, పద్మారావు నగర్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి

పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణెళి లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## సల్మాన్ ఇంటివద్ద సెక్యూరిటీ కానిస్టేబుల్ మృతి

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద విషాదం చోటుచేసుకుంది. ఇంటి వద్ద భద్రత కల్పిస్తున్న ఓ పోలీస్ కానిస్టేబుల్ అనూహ్యంగా ప్రాణాలు కోల్పోయారు. అనారోగ్యం కారణంగా డ్యూటీలో ఉండగానే ఆయన చనిపోయారు. శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. ముంబై పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ కారణంగా సల్మాన్ ఖాన్ ప్రాణాలకు ముప్పు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ఆయనకు భద్రత కల్పిస్తోంది. 2024లో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముంబై, బాంద్రాలోని సల్మాన్ ఇళ్లు గెలాక్సీ అపార్ట్‌మెంట్స్ వద్ద కాల్పులు జరిపారు.ఈ నేపథ్యంలో ఆయన ఇంటి వద్ద కూడా భద్రత ఏర్పాటైంది. సల్మాన్ ఇంటి వద్ద డ్యూటీలో ఉన్న 41 ఏళ్ల గణెళిష్ అనే కానిస్టేబుల్ శనివారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గేటు ముందు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి పోలీసులు ఆయనను హుటాహుటిన దగ్గరిలోని ఆస్పత్రికి తరలించారు. గణెళిష్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న ముంబై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

మొదటిపేజీ తరువాయి

వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు.
ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.
కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.
జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు,
ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్పిం÷-రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## గూఢచర్యం కేసులో పోలీసుల అదుపుతో వింగ్ కమాండర్

### హనీట్రాప్‌త్‌ఓ లోబర్చుకున్న పాక్ మహిళ

### – ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

పాక్ కోసం గూఢచర్యానికి పాల్పడ్డ భారత ఎయిర్‌ఫోర్స్ వింగ్ కమాండర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం మే నెలలోనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదంతం వెనుక భారీ గూఢచర్య నెట్‌వర్క్ ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్ నిఘా ఆఫీసర్లు పన్నిన హనీట్రాప్‌లో వింగ్ కమాండర్ పడ్డాడని చెప్పాయి. నిందితుడిపై అప్పటికే కొంతకాలంగా నిఘా పెట్టి ఆపై పోలీసులకు సమాచారం అందించామని ఎయిర్‌ఫోర్స్ ప్రతినిధి తెలిపారు. వ్యక్తిగత జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న వింగ్ కమాండర్ హనీట్రాప్‌లో పడ్డట్టు పోలీసులు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో పరిచయమైన ఒక మహిళ అతడి పరిస్థితిని ఆసరాగా చేసుకుని గుఢచర్యానికి ఉసిగొల్పింది. 'చాటింగ్‌తో వాళ్ల పరిచయం మొదలైంది. ఆ తరువాత వీడియో కాల్స్ చేసుకున్నారు. అతడికి నమ్మకం కలిగించాక ఆమె మిలిటరీ కదలికల సమాచారం, ఫొటోలను కోరిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మహిళ కోరిక మేరకు కీలకమైన సమాచారం, డాక్యుమెంట్స్‌ను వింగ్ కమాండర్ డిజిటల్ మాధ్యమాల ద్వారా షేర్ చేశాడు. ఆ తరువాత ఆమె సూచనలతో అతడు తన సహోద్యోగి ఫోన్‌లో స్పైవేర్ కూడా ఇన్‌స్టాల్ చేశాడు. రిమోట్‌గా డివైజ్‌లోని సమాచారాన్ని తస్కరించేందుకు, లోకేషన్ డేటాను తెలుసుకునేందుకు, ఫోన్ కాల్స్‌ను వినేలా స్పైవేర్‌ను డిజైన్ చేశారు. పాక్‌లోని హ్యాండ్లర్ల సూచనల ప్రకారం మహిళ ఆ వింగ్ కమాండర్‌ను ఉచ్చులోకి దింపినట్టు గుర్తించారు. ఇక శత్రుమూకలకు చేరిన సమాచారంతో ముప్పు ఎంత ఉందనేది విశ్లేషిస్తున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. రక్షణ రంగానికి చెందిన సీక్రెట్ సమాచారాన్ని తెలుసుకునేందుకు ఉద్దేశించిన పాక్ నిఘా నెట్‌వర్క్‌లో మహిళ భాగమైన ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళకు మార్గనిర్దేశనం చేస్తున్న విదేశీ హ్యాండర్లు ఎవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## టీచర్లపై బురదజల్లే చర్యలు సహించడం

## మెగా డిఎస్సీని ..దగా డిఎస్సీ అంటే ఎలా

వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు కదం తొక్కారు. కడప, అనంతపురం నుంచి భారీగా చేరుకున్న టీచర్లు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వాస్తవాలు వివరించినా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసిన వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.మెగా డీఎస్సీపై వైకాపా కుట్రలను తిప్పికొట్టేందుకే శనివారం చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే ఓర్చుకోలేని వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దగా డీఎస్సీ అంటే టీచర్లందరూ వైసీపీపైన యుద్ధం చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. మెగా డీఎస్సీ నిర్వహించిన మంత్రి నారా లోకేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. టీచర్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్తామంటూ ఉపాధ్యాయులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16 వేలకు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైకాపా తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. జిల్లాలోని కొండారెడ్డి బురుజు నుంచి మెగా డీఎస్సీ 2025 ఆత్మ గౌరవ ర్యాలీ ప్రారంభమైంది. ఉపాధ్యాయుల హక్కు – న్యాయమైన నియామకాలకు మద్దతు అంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. మెగా డీఎస్సీ నియామకాలపై జరుగుతోన్న తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలను ఖండిద్దాం అంటూ ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వందలాది నూతన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగనుంది. కర్నూలు నడిబొడ్డున కొండారెడ్డి బురుజు వద్ద 'థ్యాంక్యూ సీఎం సార్... థ్యాంక్యూ మినిస్టర్ నారా లోకేశ్' అంటూ టీచర్స్ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు.. వైసీపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం... ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. మాపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదు' అంటూ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అంటే మీనింగ్ తెలియని వాళ్లు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని వారు నేడు విమర్శించడం సిగ్గు చేటన్నారు.

## పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

మొదటిపేజీ తరువాయి

సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున, ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు.. మొత్తంగా రూ.2.25 కోట్లు ఇవ్వాలని, ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, కుటుంబ సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని కేసీఆర్ అన్నారు.

**రేపు నర్సంపేటకు కేసీఆర్**

మరోవైపు, కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటకు వెళ్లనున్నారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు.

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు 15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం

మొదటిపేజీ తరువాయి

డ్రైవింగ్ లైసెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఈజీగా వాలెట్‌లో పెట్టుకు నేలా ప్రభుత్వం రూపొందించింది. ఆధునిక సాంకేతిక విలువాలతో కార్డు ఆకర్షణీయంగా ఉంటుందని అధికా రులు అంటున్నారు. కొత్త కార్డుల దరఖాస్తు నిరంతర పక్రియ కావడంతో కార్డుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానే కొత్త కార్డులను అందిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు జాబితాను సిద్ధం చేశారు.

## మహిళా ఎస్‌ఐ పట్ల అసభ్య ప్రవర్తన వైకాపా నేత చింతాడ రవికోసం గాలింపు

జిల్లాలోని ఆమదాలవలస వైసీపీ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. రవి కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలిస్తున్నారు. మహిళా ఎస్‌ఐపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో రవికుమార్ పరారీలో ఉన్నారు. ఇటీవల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆముదాలవలస వైసీపీ ఇన్‌ఛార్జి చింతాడ రవి.. మహిళా ఎస్‌ఐపై అనుచితంగా ప్రవర్తించారంటూ ఓ వీడియో బయటకు వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి వైసీపీ నేత సహా 21 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో రవి ఏ1గా ఉన్నారు. జగన్ పర్యటన అనంతరం గత పది రోజులుగా అరెస్ట్ భయంతో వైసీపీ నేతతోపాటు అనుచరులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. రవిని అరెస్ట్ చేసేందుకు విస్తృతంగా గాలిస్తున్నారు. నిన్నటి నుంచి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి వైసీపీ నేత ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. 21 మందిలో నిన్న రాత్రి ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఎస్‌ఐపై అనుచితంగా ప్రవర్తించడంతో పాటు దాడి చేశారనే ఉద్దేశంతో రవితో పాటు 21 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో వైసీపీ నేతను ఏ క్షణంలో అయినా అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## మారిన తిరుపతి-కరీంనగర్ బైవీక్లీ టైమ్ తిరుపతిలో 15 నిముషాలు ముందుకు జరిగిన సమయం

ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి– కరీంనగర్ బైవీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12761) బయలుదేరే సమయాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు సవరించారు. ప్రస్తుతం ప్రతీ బుధ, శనివారాల్లో తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి రాత్రి 8:05 గంటలకు బయలుదేరుతున్న ఈ రైలు, అక్టోబరు 10 నుంచి రాత్రి 7:50 గంటలకు బయలుదేరనుంది. అంటే ప్రస్తుతం ఉన్న సమయంతో పోలిస్తే 15 నిమి షాల ముందుగా ప్రారంభమవుతుంది. గూడూరు, విజయవాడ, వరంగల్, పెద్దపల్లి మార్గం మీదుగా కరీంనగర్‌కు చేరే ఈ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరే సమయ మార్పునకు సంబంధించి దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పును ప్రయాణికులు గమనించి, తమ ప్రయాణ ప్రణాళికలను అందుకు అనుగుణంగా మార్చుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 09, 2026

# జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి

- వరంగల్ ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా నియామక ధ్రువీకరణ పత్రం అందుకున్న డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి
- నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ
- డిగ్రీ కళాశాల వైస్ ప్రెసిడెంట్‌గా రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం..
- వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి సేవలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా సేవలు

**కరపత్రం ప్రతినిధి జనగామ, ఆగస్టు 8**

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ముచ్చ రాజిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ జారీ చేసిన నియామక ఉత్తర్వుల ప్రకారం ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య చేతుల మీదుగా


JANGAON DISTRICT CONGRESS COMMITTEE
# 2-10-73, Ganesh Street, Behind Bus Depot, Jangaon -506167, Telangana.
DHANVANTHI LAKSHMINARAYANA LAKAVATH
DCC PRESIDENT
Lr.No. 68/DCCPRESIDENT/JANGAON/2026 Date : 08-08-2026
నియామక ఉత్తర్వు (APPOINTMENT ORDER)
శ్రీ ముచ్చ రాజి రెడ్డి గారు
స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం.
శుభాకాంక్షలతో..

ముచ్చ రాజిరెడ్డి నియామక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు, నూతన కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని ముచ్చ రాజిరెడ్డికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

**కాకతీయ డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘం నాయకుడు నుంచి జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ వరకు.. ముచ్చ రాజిరెడ్డికి కీలక బాధ్యతలు**

విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ భావజాలంతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించిన ముచ్చ రాజిరెడ్డి తాజాగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ జారీ చేసిన నియామక ఉత్తర్వుల మేరకు ఆయన ఈ బాధ్యతలు స్వీకరించారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించిన రాజిరెడ్డి 1983--84 విద్యా సంవత్సరంలో కళాశాల విద్యార్థి సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం అనంతరం కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ)లోకి విస్తరించింది. 1985 నుంచి నాలుగేళ్లపాటు వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్‌లో సెక్రటరీగా పనిచేస్తూ యువతను కాంగ్రెస్ వైపు సమీకరించడంలో తనవంతు పాత్ర పోషించారు. అనంతర కాలంలో వ్యాపార, వృత్తిపరమైన బాధ్యతల కారణంగా కొంత విరామం వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీతో తన అనుబంధాన్ని కొనసాగించారు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థలో చార్టర్ సభ్యుడిగా వర్ధన్నపేట క్లబ్‌లో 2004లో చేరి, క్లబ్ అధ్యక్షుడు, జోన్ చైర్మన్, రీజనల్ చైర్మన్ గా అనేక జిల్లా భాధ్యత లను నిర్వహించి 2021-22 సంవత్సరం లో జిల్లా గవర్నర్ గా పదవి భాధ్యత ల ను నిర్వహించారు. గవర్నర్ గా విద్యా, వైద్య రంగాల తో పాటు అనేక రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం అప్పగించిన బాధ్యతల్లో భాగంగా.., జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులై మరోసారి క్రియాశీల రాజకీయాల్లో కీలక బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ.. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన టీ-పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్, టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం శాపల్లి గ్రామానికి చెందిన ముచ్చ రాజిరెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీలో కీలక బాధ్యత దక్కడంతో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి.. మలిదశ గ్రంథాలయోద్యమం చేపట్టాలి

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 8**

తెలంగాణ ఉద్యమ తరహాలో ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి కోసం మలిదశ గ్రంథాలయోద్యమం చేపట్టాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ అన్నారు. తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ అధ్యక్షతన శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 'తెలంగాణ ప్రజా గ్రంథాలయాలు ప్రస్తుత స్థితి సవాళ్లు మరియు భవిష్యత్తు దిశ నిర్దేశము' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రజలకు విజ్ఞానం అందించేవి గ్రంథాలయాలని, ఇటువంటి గ్రంథాలయాలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై



ఉందని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో చర్చించేందుకు అభివృద్ధి నివేదిక తయారు చేయాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా జిల్లా గ్రంథాలయ సంస్థలకు ప్రజలు కట్టే ప్రాపర్టీ టాక్స్ ద్వారా మున్సిపల్, గ్రామ పంచాయితీలు వసూలు చేసే అమౌంట్ నుంచి 8 శాతం పర్సంటేజ్ లైబ్రరీ సెస్ కింద ఆయా జిల్లా గ్రంథాలయ సంస్థలకు ఎప్పటికప్పుడు చెల్లిస్తేనే గ్రంథాలయాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇప్పటి వరకు వివిధ మున్సిపాలిటీలు, పంచాయతీలు కొన్ని వందల కోట్ల రూపాయలు జిల్లా గ్రంథాలయ సంస్థలకు బకాయిలుగా ఉన్నాయని కొక్కుల దేవేందర్ తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధి గూర్చి, గ్రంథాలయ సెస్ గురించి, రిక్రూట్మెంట్ గురించి ప్రొఫెసర్ ఎస్.సుదర్శన్ రావు వివరించారు. కార్యక్రమంలో వనం దుశ్యంతల, తుమ్మ సత్యనారాయణ, సుధాకర్ గౌడ్, ప్రొఫెసర్ ప్రపుల్ల చంద్ర, సంగిశెట్టి శ్రీనివాస్, కస్తూరి ప్రభాకర్, దాచేపల్లి బుచ్చయ్య, సోమ శివయ్య, షేక్ ఆదం షఫీ, బైరి నర్సయ్య, పి.చంద్రయ్య, బి.మహేందఞ కె. వెంకటేశ్వర్ రెడ్డి, కుమారస్వామి, గ్రంథాలయ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ శాఖలో 23 ఏఎస్ఐ పోస్టులు

- ఆగస్టు 19 నుంచి దరఖాస్తులు.. సెప్టెంబర్ 9 చివరి గడువు

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 7**

తెలంగాణ పోలీస్ శాఖలో స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ (ఎస్‌సీటీ) అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 23 ఏఎస్ఐ పోస్టులను భర్తీ చేయనున్నట్లు బోర్డు ప్రకటించింది. అర్హత కలిగిన అభ్యర్థులు 2026 ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు




చేసుకోవచ్చు. బీఈ, బీటెక్, బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్) లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌తో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు నిబంధనల ప్రకారం గరిష్టంగా 5 సంవత్సరాల వరకు వయోపరిమితిలో సడలింపు కల్పించనున్నారు. పోస్టుల సంఖ్య, విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, ఎంపిక విధానం, పరీక్షా విధానం తదితర పూర్తి వివరాలను అధికారిక నోటిఫికేషన్‌లో పరిశీలించిన అనంతరం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని టీఎస్ఎల్‌పీఆర్‌బీ సూచించింది. దరఖాస్తుకు ముందు నోటిఫికేషన్‌లోని అన్ని నిబంధనలను తప్పనిసరిగా పరిశీలించాలని బోర్డు పేర్కొంది.

# 16వ డివిజన్‌లో 'హర్ ఘర్ తిరంగా' యాత్ర సన్నాహక సమావేశం

- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి
- దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా 'హర్ ఘర్ తిరంగా' యాత్ర

**కరపత్రం ప్రతినిధి వరంగల్, ఆగస్టు 8**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్‌లో నిర్వహించనున్న 'హర్ ఘర్ తిరంగా' యాత్రను విజయవంతం చేసేందుకు శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాదారపు శివకుమార్ మాట్లాడుతూ.. దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సమగ్రతను చాటే విధంగా 'హర్ ఘర్ తిరంగా' యాత్రను డివిజన్‌లో ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు ప్రజలను చైతన్య పరచాలని కోరారు. జాతీయ జెండా పట్ల గౌరవాన్ని, దేశభక్తి భావనను ప్రతి కుటుంబంలో పెంపొందించేలా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్



మాట్లాడుతూ.. జాతీయ సమైక్యత, దేశ సమగ్రతను చాటేందుకు ప్రతి ఒక్కరూ 'హర్ ఘర్ తిరంగా' యాత్రలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డివిజన్‌లోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గట్టికొప్పుల రాంబాబు మాట్లాడుతూ.. డివిజన్‌లో నిర్వహించనున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించడంతో పాటు, కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. దేశభక్తి, జాతీయతా భావాలను ప్రజల్లో



మరింత బలోపేతం చేసేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ సన్నాహక కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆరె కుమార్, గిరిధర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గోదాసి అశ్వినికుమార్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు బైకని వెంకటేష్, సమాచార సాంకేతిక విభాగం కన్వీనర్ బొమ్మగాని దిలీప్‌కుమార్, డివిజన్ సీనియర్ నాయకులు వేణు, సభావత్ గణేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకతల శ్రీనివాస్, సభావత్ నాగరాజు, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, గోదాసి లింగమూర్తి, తోగరు రాజకుమార్, పొలాబోయిన నవీన్‌కుమార్, ఓబీసీ డివిజన్ అధ్యక్షుడు రాజకుమార్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

**కరపత్రం ప్రతినిధి వరంగల్,ఆగస్టు 7**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని వరంగల్ ప్రాజెక్టు లక్ష్మీనగర్ సెక్టార్ పరిధిలోని విద్యానగర్ ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు



నిర్వహించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల తల్లులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.శిశువు పుట్టిన వెంటనే తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,అనంతరం తల్లిపాలతో పాటు పరిపూరక ఆహారం అందించాలని సూచించారు.రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.బాలికల భవిష్యత్ విద్య,ఉన్నత చదువులు,వివాహ అవసరాలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి కుటుంబం తమ కుమార్తెల పేరిట ఖాతా ప్రారంభించి క్రమం తప్పకుండా పొదుపు చేయాలని సూచించారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి మాట్లాడుతూ..3 నుంచి 6 ఏళ్ల పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు.కేంద్రాల్లో ప్రీ-స్కూల్ విద్యతో పాటు ఆటల ద్వారా అభ్యసన,పోషకాహారం,ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం చిన్నారులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.ఆటల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం,సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు,సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో సీడీపీఓ విద్య,సూపర్‌వైజర్లు,అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు,గర్భిణీలు,బాలింతలు,తల్లిదండ్రులు,చిన్నారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ రెండో విడతపై బీజేపీ రాష్ట్రస్థాయి కార్యశాల

- ఓటరు జాబితాల సవరణపై బూత్ స్థాయి కార్యాచరణకు దిశానిర్దేశం

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 8**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రెండో విడత ప్రక్రియపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించింది. ఈ మేరకు హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో శనివారం ఎస్ఐఆర్ రెండో విడతపై రాష్ట్రస్థాయి కార్యశాలను నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్ఐఆర్ రాష్ట్ర కన్వీనర్ వేముల అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాలలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతో పాటు రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటరు జాబితాల పరిశీలన, అర్హులైన ఓటర్ల పేర్ల నమోదుకు సహకరించడం, అర్హత లేని లేదా నకిలీ నమోదులను గుర్తించడం, ఓటర్లకు అందుబాటులో



ఉన్న సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై కార్యశాలలో ప్రధానంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ రెండో విడత ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో



చేపట్టాల్సిన కార్యాచరణ, బూత్ స్థాయిలో సమన్వయం, ఓటరు జాబితాలపై నిరంతర పర్యవేక్షణ వంటి అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా సవరణ ప్రక్రియలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు.

# బుద్ధి శ్రీను మాతృమూర్తి ముత్యాలమ్మకు ఈటల రాజేందర్ నివాళి

**కరపత్రం ప్రతినిధి మేడ్చల్, ఆగస్టు 8**

మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీను తల్లి ముత్యాలమ్మ మృతి పట్ల మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ముత్యాలమ్మ శనివారం ఉదయం పరమపదించగా, ఈ విషయం తెలుసుకున్న ఎంపీ ఈటెల రాజేందర్ జగన్‌గూడలోని ఆమె నివాసానికి చేరుకుని ముత్యాలమ్మ పార్థివదేహానికి



పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బుద్ధి శ్రీను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ముత్యాలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎంపీ ఈటల రాజేందర్, ముత్యాలమ్మ మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# బాబాయి మృతిని తట్టుకోలేక అబ్బాయి ఆత్మహత్య

ప్రకాశం జిల్లా కంభంలో తీవ్ర విషాదం ఘటన చోటుచేసుకుంది. బాబాయి మృతి చెందడాన్ని తట్టుకోలేక ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. బాబాయి మణికుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న క్లైమ్ బాబు అనే యువకుడు.. తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ బాధలోనే కంభం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ప్రాణాలు తీసుకున్నాడు. ఒకే కుటుంబంలో వరుసగా ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మణికుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయనను గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ మణికుమార్ మృతి చెందారు. బాబాయి మృతి వార్త క్లైమ్ బాబును తీవ్రంగా కలిచివేసినట్లు తెలుస్తోంది. బాబాయితో ఉన్న అనుబంధం కారణంగా ఆయన మృతిని జీర్ణించుకోలేక తీవ్ర మనోవేదనకు గురైన బాబు.. కంభం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మణికుమార్, ÷-లక్లైమ్ బాబు మృతదేహాలకు కుటుంబ సభ్యులు ఒకేసారి అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే కుటుంబంలో ఇద్దరి అంత్యక్రియలు ఒకేసారి జరగడం చూసి స్థానికులు సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన కంభం ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

▪ తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకుల నివాళి

కరపత్రం ప్రతినిధి హనుమకొండ, ఆగస్టు 8



నర్సంపేట మాజీ శాసనసభ్యుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి వ్యవస్థాపక సభ్యుడిగా కొనసాగుతూ తెలంగాణ ఉద్యమాన్ని వరంగల్ జిల్లాలో దశదిశలా విస్తరించడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. నర్సంపేట శాసన సభ్యుడిగా నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి నర్సంపేట నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ ఉద్యమ కారులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు, ఆత్మ హనుమకొండ జిల్లా మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ మండల అధ్యక్షుడు ఆకుల కుమార్, బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమ కారులు గరిగె మురళి, జన్ను కిషన్, వీసం కరుణాకర్ రెడ్డి, గుండవేని మురళీకృష్ణ, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాజిపేట్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

కరపత్రం ప్రతినిధి కాజీపేట, ఆగస్టు 8



తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లిలో పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మాతో పాటు 2001 నుండి మరణం ముందు వరకు పెద్ది జ్ఞాపకాలను గుర్తు చేస్తూ పెద్ది మరణం బి ఆర్ ఎస్ పార్టీకి తీవ్ర నష్టమని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గా ఉన్నప్పుడు మాతో ఎన్నో ఉద్యమాలు రైల్ రోకో లు బస్ బంద్ లాంటి కార్యక్రమాలు ఎన్నో కార్యక్రమాలు మాతో చేయించేవాడని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ అర్బన్ జిల్లా నాయకులు శిరుమల్ల దశరథం ఎండి అఫ్జల్ ఎండి హుస్సేన్ జానీ పోలేపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల పారదర్శకతకు తొలి అడుగు.. నియంత్రణ చట్టం తీసుకురావాలి

▪ బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జేకే

కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 8



ప్రైవేట్ పాఠశాలలు తమ ఫీజుల వివరాలను తప్పనిసరిగా బహిరంగంగా ప్రకటించేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినదని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జేకే అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలపై బీఆర్ఎస్వీ కొనసాగిస్తున్న పోరాటాల ఫలితంగానే ఈ నిర్ణయాన్ని ఫీజుల పారదర్శకత దిశగా తొలి అడుగుగా భావిస్తున్నామని తెలిపారు.అయితే ఫీజుల వివరాలు ప్రకటించడం మాత్రమే సరిపోదని, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక "ఫీజుల నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ బిల్లు" ప్రవేశపెట్టి చట్టబద్ధమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు."విద్య హక్కు.. వ్యాపారం కాదు" అని పేర్కొన్న జేకే, అధిక ఫీజుల భారంతో తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యా రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం మరింత ముందుకు రావాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకు, అధిక ఫీజుల భారం తగ్గే వరకు బీఆర్ఎస్వీ పోరాటం కొనసాగుతుందని జేకే స్పష్టం చేశారు.

## ప్రపంచ రికార్డుకు సిద్ధమైన ఆల్వాల్ కానిస్టేబుల్ సుధాకర్

కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 8



ఆల్వాల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కరాటే క్రీడాకారుడు వి. సుధాకర్ ప్రపంచ రికార్డు సాధనకు సిద్ధమయ్యారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి పర్యవేక్షణలో ఆగస్టు 9న హైదరాబాద్‌లో ఈ రికార్డు ప్రయత్నం నిర్వహించనున్నారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో సుధాకర్ 9 రకాల కరాటే టెక్నిక్స్‌తో కేవలం 8 నిమిషాల్లో 80 శాబాద్ (రాక్) టైల్స్‌ను విరగగొట్టే సాహసం చేయనున్నారు. భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ప్రయత్నాన్ని చేపడుతున్నారు. 2013 నుంచి కరాటేలో శిక్షణ పొందుతున్న సుధాకర్ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పలు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు. ఆల్ ఇండియా ప్రిజన్స్ డ్యూటీ మీట్‌లో జాతీయ స్థాయిలో కాంస్య పతకం కూడా సాధించారు. పోలీస్ విధులతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ ప్రపంచ రికార్డు ద్వారా తెలంగాణ, దేశానికి గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని సుధాకర్ తెలిపారు.

# ఓబీసీ మోర్చా బలోపేతమే లక్ష్యం

▪ నక్షత్ర కాలనీ ఆధ్వర్యంలో బిజెపి ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ పటేల్ కు ఘన సన్మానం

▪ ఓబీసీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తా: మహేందర్ పటేల్

కరపత్రం ప్రతినిధి హనుమకొండ, ఆగస్టు 8



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మందోటి మహేందర్ పటేల్ ఇటీవల నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని, శనివారం హనుమకొండ గోపాల్ పూర్ లోని నక్షత్ర కాలనీ ఆధ్వర్యంలో మహేందర్ పటేల్ కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నక్షత్ర కాలనీ అధ్యక్షుడు మల్ల సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేందర్ పటేల్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్ నాయకత్వంలో మహేందర్ పటేల్ నియామకం జరగగా, వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు జి. రవికుమార్ ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నక్షత్ర కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. మహేందర్ పటేల్‌కు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహేందర్ పటేల్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు, ఓబీసీ వర్గాల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజలకు మరింత చేరువయ్యేలా పనిచేస్తానని పేర్కొన్నారు. మహేందర్ పటేల్‌కు కొత్త బాధ్యతలు లభించడం పట్ల పలువురు నాయకులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న ఆయనకు ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఆయన నాయకత్వంలో ఓబీసీ మోర్చా మరింత చురుకుగా పనిచేసి పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి, ముత్యాల రమేష్, ఏఈ శ్రీనివాస్, రవీందర్, సత్య నారాయణ, గొల్ల రాము, వెంకటేష్, సాయి, రమేష్ తదితరులు పాల్గొని మహేందర్ పటేల్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీలో తెల్లాకుల రామకృష్ణకు కీలక బాధ్యత

▪ నియామక పత్రం అందజేసిన ఎంపీ కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి

▪ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న రామకృష్ణ

కరపత్రం ప్రతినిధి బ్యూరో, ఆగస్టు 8



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుడిగా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన తెల్లాకుల రామకృష్ణ నియమితులయ్యారు. జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య అందజేశారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతనంగా నియమితులైన జిల్లా కమిటీ సభ్యులు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన తెల్లాకుల రామకృష్ణ మాట్లాడుతూ.. జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీలో తనకు స్థానం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారం, మార్గ దర్శకత్వంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని రామకృష్ణ పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం సూచనలు, ప్రజా ప్రతినిధుల ఆదేశాలకు అనుగుణంగా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమైన పునాది ఏర్పడేలా కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని రామకృష్ణ వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కాంగ్రెస్ కమిటీలో బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేస్తానని రామకృష్ణ స్పష్టం చేశారు.

## హత్య కేసును ఛేదించిన సైదాబాద్ పోలీసులు

▪ నిందితుడి అరెస్ట్.. సరూర్‌నగర్ చెరువులో కత్తి స్వాధీనం

హైదరాబాద్ ప్రతినిధి గౌరవ్ బీద్కర్, ఆగస్టు 8



సింగరేణి కాలనీలో జరిగిన హత్య కేసును సైదాబాద్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో 21 ఏళ్ల ఆటోరిక్షా డ్రైవర్‌ను అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు నేరానికి సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి మృతుడితో గతంలో ఉన్న వ్యక్తిగత విభేదాలే హత్యకు కారణమైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి కాలనీలో ఆగస్టు 4న మహ్మద్ ఫాసీ అహ్మద్ అమీర్ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో.. మృతుడితో నిందితుడికి గతం నుంచి వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లు తేలింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరగగా, ఆగ్రహానికి గురైన నిందితుడు కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం హత్యకు ఉపయోగించిన కత్తిని అక్కడే ఉంచితే ఆధారాలు లభించే అవకాశం ఉందని భావించి, దానిని సరూర్‌నగర్ చెరువులో పడేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కీలక ఆధారాలు స్వాధీనం నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు అతను నేరానికి ఉపయోగించిన ఆటోరిక్షాతో పాటు రక్తపు మరకలున్న దుస్తులు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కత్తిని కూడా వెలికితీసేందుకు చర్యలు చేపట్టారు. హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది సహకారంతో సరూర్‌నగర్ చెరువులో గాలింపు చేపట్టి కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరెస్టు చేసిన నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్‌కు ఆదేశించారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు

చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొనసాగింది. చార్మినార్ జోన్, సైదాబాద్ డివిజన్‌కు చెందిన పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి కేసును ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోవడం ద్వారా దర్యాప్తులో కీలక పురోగతి సాధించారు.

## కృష్ణారావు సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు అందించాలి

▪ 'మిస్ అండ్ మిస్టర్' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 8





ప్రముఖ రచయిత, వైద్యులు, సినీ రంగంతో అనుబంధం కలిగిన స్వర్గీయ ఒద్దిరాజు కృష్ణారావు రచించిన 'మిస్ అండ్ మిస్టర్' పుస్తకాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆవిష్కరించారు. శనివారం హైదరాబాద్ నార్సింగి--మంచిరేవులలోని 10 విల్లాస్‌లో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన ఒద్దిరాజు కృష్ణారావు సాహిత్య, వైద్య, సినీ రంగాల్లో తనదైన ముద్ర వేశారు. ఇనుగుర్తికి చెందిన ఒ.వీ. నరసింహారావు, రంగనాయకమ్మ దంపతుల కుమారుడైన కృష్ణారావు పలు సినిమాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించడంతో పాటు రచయితగా విశేష గుర్తింపు పొందారు. 1995లో ఆయన పరమపదించారు.

ఆయన రచించిన 'మిస్ అండ్ మిస్టర్' వినోదం, శృంగారం, హాస్యంతో కూడిన రచనగా పాఠకులను అలరించే విధంగా రూపొందింది. ఇంతకాలం వెలుగులోకి రాని ఈ రచనను పుస్తక రూపంలో తీసుకురావడం ద్వారా కృష్ణారావు సాహిత్య ప్రతిభను నేటి తరానికి పరిచయం చేస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కృష్ణారావుతో తనకున్న సాన్నిహిత్యాన్ని, ఆయనతో ముడిపడిన అనుబంధ జ్ఞాపకాలను కుటుంబ సభ్యులతో కలిసి గుర్తు చేసుకున్నారు. కృష్ణారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సాహిత్యం, వైద్యం, సినీ రంగాల్లో ఆయన చేసిన కృషి స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచనలు భావితరాలకు అందేలా చేయడం అభినందనీయమన్నారు. పుస్తకావిష్కరణకు ముందు నిర్వహించిన దీపారాధన, పూజా కార్యక్రమాల్లో ఎంపీ రవిచంద్ర పాల్గొన్నారు. అనంతరం కృష్ణారావు కుటుంబ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీ.ఎల్. నర్సింహారావు, సుభాష్ చంద్ర, రమేష్, శిరీష్ రెడ్డి, సీతారాం చందర్ రావు, ఉమాశంకర్ రావు, శ్రీనివాసరావు, వేణుగోపాల్ రావు, అనిల్ కుమార్, సతీష్, కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయాలకు ప్రతీకగా గోరింటాకు పండుగ

▪ ఐదో వార్డులో మహిళల సందడితో ఘనంగా వేడుకలు

కరపత్రం ప్రతినిధి హుజురాబాద్, ఆగస్టు 8





హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో కౌన్సిలర్ సొల్లు సునీత ఆధ్వర్యంలో గోరింటాకు పండుగను మహిళలు ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదో వార్డుకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ సందడి చేశారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో గోరింటాకుకు ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా మహిళలు పేర్కొన్నారు. చేతులకు పెట్టుకున్న గోరింటాకు ఎర్రగా పండితే తమ జీవితాలు కూడా సుఖసంతోషాలతో పండాలని నమ్మకం, విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోందన్నారు. మహిళల ఐక్యతకు, ఆనందానికి ప్రతీకగా గోరింటాకు పండుగను నిర్వహించినట్లు తెలిపారు.కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అన్ని వర్గాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఈ వేడుకలు నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. సంప్రదాయాలను పరిరక్షిస్తూ మహిళల్లో సోదరభావం, ఐక్యత, ఆత్మీయత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కౌన్సిలర్ సొల్లు సునీత తెలిపారు.గోరింటాకు వేడుకల సందర్భంగా మహిళలు పాటలు పాడుతూ, పరస్పరం గోరింటాకు పెట్టుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఐదో వార్డులో మహిళలంతా కలిసి ఆనందంగా నిర్వహించిన ఈ పండుగ ఆహ్లాదకర వాతావరణాన్ని నెలకొల్పింది.